ప్రజాశక్తి
మంగళవారం 30 డిసెంబర్ 2025
7
శ్రీ సత్యసాయి

అధిక రక్తస్రావంతో తల్లి → రోడ్డు ప్రమాదంలో శిశువు మృతి

ప్రజాశక్తి-హిందూపురం, పెనుకొండ

బిడ్డకు జన్మనిచ్చిన తల్లి తీవ్ర రక్తస్రావంతో మరణించింది. ఇది జరిగిన కొన్ని గంటలకే నవజాత శిశువు రోడ్డు ప్రమాదంలో మరణించింది. శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం మండలం బసవపల్లి గ్రామంలో ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... హిందూపురం మండల పరిధిలోని బసవనపల్లికి చెందిన నజ్మాకు బత్తలపల్లికి చెందిన కలీంతో రెండేళ్ల క్రితం వివాహమైంది. నజ్మాకు పురిటి నొప్పులు రావడంతో కాన్పు కోసం ఆదివారం నాడు హిందూపురం జిల్లా ప్రభుత్వాస్పత్రికి కుటుంబ సభ్యులు తీసుకెళ్లారు. ఆసుపత్రిలోనే పండంటి ఆడశిశువు జన్మించింది. అయితే ప్రసవం జరిగిన కొద్ది సేపటికి తల్లికి తీవ్ర రక్తస్రావం కావడంతో బ్లడ్‌ప్రెజర్ పెరిగింది. పరిస్థితి విషమంగా మారడంతో అక్కడి వైద్యులు మెరుగైన వైద్యం కోసం అనంతపురం వెళ్లాలని సూచించారు. అనంతపురం వెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ నజ్మా మృతి చెందింది. కుటుంబ సభ్యులు సోమవారం ఉదయం మహాప్రస్తానం వాహనంలో నజ్మా మతదేహంతో శిశువును వారి స్వగ్రామానికి తీసుకుని బయల్దేరారు. వాహనం పెనుకొండ వద్దకు రాగానే ముందు వెళుతున్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నవజాత శిశువు మతి చెందింది. మిగిలిన వారు స్వల్పంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే గాయపడిన వారిని పెనుకొండ ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. ఈ ఘటన ఆ కుటుంబాన్ని శోకసంద్రంలో నింపింది.

మరణించిన శిశువు

నజ్మా(ఫైల్‌ఫొటో)

ప్రమాదంలో దెబ్బతిన్న మహా ప్రస్థానం వాహనం

భూ, రెవెన్యూ సమస్యల పరిష్కారానికి చర్యలు

కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్

రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న రెవెన్యూ సంబంధిత సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి వినూత్న రీతిలో "రెవిన్యూ క్లినిక్స్" కార్యక్రమాన్ని సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో ప్రారంభించారు. రెవెన్యూ డివిజన్ వారీగా జిల్లాలోని అన్ని మండలాల ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నాలుగవ సోమవారం జిల్లా కేంద్రంలో ఈ రెవెన్యూ క్లీనిక్స్ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మిగతా వారాల్లో ఆయా డివిజన్ స్థాయిలోనే ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. తహశీల్దార్లు, ఆర్డీవో ఒకే చోట ఉండి, రికార్డులన్నింటినీ సిద్ధంగా ఉంచుకుని ఫిర్యాదులను పరిశీలిస్తారన్నారు. సర్వే చేయాల్సిన వాటిపైనా నిర్ణయాలను వారే చేస్తారన్నారు. భూ సంబంధిత అన్ని అంశాలను అత్యంత ప్రాధాన్యతతో పరిశీలిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అడంగల్‌లో మార్పులు, చేర్పులు చేయాలన్నా తహశీల్దార్ స్థాయిలో ఎడిట్ చేసేలా ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. సచివాలయం స్థాయిలో డిజిటల్ అసిస్టెంట్ వెల్ఫేర్ అసిస్టెంట్ ద్వారా గ్రీవెన్స్ పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. మండల స్థాయి సమస్యలపై ప్రజలు కలెక్టరేట్‌కు వస్తే పరిష్కారం అవుతాయన్న అపోహను వదలి సమస్యలను స్థానికంగా ఉన్న ఆర్డీవో, తహశీల్దార్ అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కూడా మీసేవ ఏపీ సేవల ద్వారా అందించే సర్వీసులు అన్నీ కూడా వాట్సప్ ద్వారా ఫోనులోనే పొందవచ్చని తెలియజేశారు. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అడంగల్ సర్వీస్ ఏ విధంగా పొందాలన్న విషయాన్ని అర్జీదారునికి అతని ఫోన్లో కలెక్టర్ నేరుగా వివరించారు. 20 సంవత్సరాలు నుంచి పరిష్కారం కాకుండా ఉన్న భూమి విస్తీర్ణం సమస్యకు అక్కడికక్కడే పరిష్కారం చూపి 1బి రికార్డును సంబంధిత అర్జీదారుకు కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్, డిఆర్‌ఒ సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీవోలు సువర్ణ, మహేష్, వివిఎస్.శర్మ, ఆనందకుమార్, తహశీల్దార్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

పోలీసు ఆంక్షలు పాటించకుంటే చర్యలు

31న ప్రతి సర్కిల్‌లో చెక్ పోస్టు ఏర్పాటు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిఐ రాజగోపాల్ నాయుడు

ప్రజాశక్తి-హిందూపురం

డిసెంబర్ 31 రాత్రి పట్టణంతో పాటు డివిజన్ వ్యాప్తంగా ప్రజలు పోలీసుల ఆంక్షలు పాటించాలని పట్టణ, రూరల్ సిఐలు కోరారు. పట్టణ సిఐలు రాజగోపాల్ నాయుడు, అబ్దుల్ కరీం, రూరల్ సిఐ జనార్దన్‌లు సోమవారం నాడు పట్టణంలోని వన్ టౌన్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 31వ తేదీ రాత్రి హిందూపురం పట్టణంతో పాటు లేపాక్షి, చిలమత్తూరు మండల కేంద్రాల్లో విధించిన ఆంక్షలను పాటించాలన్నారు. జాతీయ రహదారులు, మిగితా రహదారులు, పబ్లిక్ స్థలాల్లో వేడుకలు నిషేదం అన్నారు. టపాసులు కాల్చడం, మద్యం మత్తులో వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం దుకాణాలు, రెస్టారెంట్లు బార్‌లు, నిర్ణీత సమయంలోగా మూసివేయాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. హిందూపురం పట్టణంలో భారీ ఎత్తున పోలీసు బందోబస్తు ఉంటుందన్నారు. మహిళలు, బాలికలను వేధించే ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో సన్నిహితులు, కుటుంబ సభ్యులతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని సూచించారు. రాత్రి 10 గంటల తరువాత పోలీసులు వాహనాల తనిఖీలు ఉంటాయని, ఆత్యవసరమైతేనే బయటకు రావాలని సూచించారు.

మట్టి అక్రమ రవాణాను అరికట్టాలి : వైసిపి

ప్రజాశక్తి-సోమందేపల్లి

మండలంలోని పలు చెరువులలో చేపడుతున్న మట్టి అక్రమ తరలింపు చర్యలను ఆపాలని వైసిపి పెనుకొండ నియోజకవర్గ సమన్వయకర్త ఉషశ్రీ చరణ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు వైసిపి నాయకులు సోమవారం నిరసన చేపట్టి డిప్యూటీ తహశీల్దార్ రెడ్డి శేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉషశ్రీ మాట్లాడుతూ మండలంలోని కొత్తపల్లి, మాగే చెరువు తదితర చెరువులలో మంత్రి సవిత ఆధ్వర్యంలో తెలుగుదేశం నాయకులు మట్టిని అక్రమ తరలిస్తున్నారని ఆరోపించారు. చెరువులో ఉన్న మట్టి తరలింపు కోసం ఏపుగా పెరిగిన చెట్లను సైతం తొలగిస్తున్నారని అన్నారు. మంత్రి సవిత తన నియోజకవర్గంలో మట్టి, ఇసుక అక్రమ రవాణా, కంకర, మైనింగ్ లను అడ్డగా మార్చుకొని అక్రమ సంపాదన చేస్తున్నారని ఆరోపించారు. ఎవరైనా అడ్డుకొని ప్రశ్నిస్తే వారిపైన అక్రమ కేసులు బనాయిస్తూ చిత్రహింసలకు గురిచేస్తున్నారని విమర్శించారు. నియోజకవర్గంలోనిఅధికారులను తన గుప్పెట్లో పెట్టుకొని కోట్ల రూపాయల ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారని కొండలు, గుట్టలు, చెరువులు, శ్మశాన వాటికలు కూడా ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ అక్రమాలు ఆపకపోతే రానున్న రోజుల్లో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ గజేంద్ర, టౌన్ కన్వీనర్ శ్రీనివాసులు, ఉపసర్పంచి వేణు, మాజీ కన్వీనర్ నారాయణరెడ్డి, పట్టణ కార్యదర్శి ఘట్టామంజు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి నాయకులు

వాస్తవాలకు నిలువుటద్దం ప్రజాశక్తి

క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే కందికుంట

ప్రజాశక్తి - కదిరి టౌన్

ప్రజల సమస్యలపై వారి పక్షాన వాస్తవాలు ప్రచురించడంలో ప్రజాశక్తి దినపత్రిక వాస్తవికతకు నిలువుటద్దంగా నిలిచిందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. ప్రజాశక్తి దినపత్రిక తీసుకొచ్చిన 2026 నూతన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే తన కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాశక్తి దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి విలేకరులు హరి, శ్రీనివాసులు, మల్లికార్జున, నరసింహానాయుడు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

ముస్తాబైన కదిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయం

'ముక్కోటి'కి ముస్తాబైన ఖాద్రీశుడి ఆలయం

ప్రజాశక్తి - కదిరి టౌన్

ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీమత్ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వివిధ పుష్పాలంకరణ తో సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. వైకుంఠ ఏకాదశి సందర్భగా మంగళవారం తెల్లవారుజామున 3.30 గంటలకు ఉత్తర ద్వారం గుండా భక్తులకు దర్శనం భాగ్యం కల్పిస్తారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ప్రత్యేక చొరవ తీసుకొని తగిన ఏర్పాట్లు చేయిస్తున్నారు. ఈ ఏర్పాట్లకు సంబంధించి సోమవారం అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామికవాడ కాలుష్యంపై పరిశీలన

ప్రజాశక్తి వార్త కథనాలకు స్పందన | **కలెక్టర్‌కు న్యాయవాది ఫిర్యాదు**

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం రూరల్ మండలం తుమకుంట, గోళాపురం పారిశ్రామిక వాడలో ఉన్న స్టీల్, రసాయన పరిశ్రమలతో పాటు వీర్ గో, తదితర పరిశ్రమలు చిమ్మే విష వాయువులతో పాటు ఆ పరిశ్రమల నుంచి వచ్చే రసాయన వ్యర్థాలను భూమిలో పడేసి గాలితో పాటు భూమి, భూమిని సైతం కలుషితం చేస్తున్నాయని ప్రజాశక్తి ప్రత్యేక కథల రూపంలో సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చింది. కథనాలు వచ్చినప్పుడు మాత్రమే అధికారులు పారిశ్రామిక వాడకు వచ్చి పరిశీలన చేసి, నమూనాలను సేకరించి, ల్యాబ్‌కు పంపుతామని, రిపోర్టులు వచ్చిన వెంటనే చర్యలు చేపడతామని చెప్పి వెళ్లిపోవడం జరుగుతోంది. అధికారులు నమూనా సేకరణ పేరుతో భారీ ఎత్తున ముడుపులు తీసుకుని వెళ్తున్నారనే విమర్శలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. ఈ అంశాలను గమనించిన న్యాయవాది నవేరా రెహ్మాన్ ఎన్ఎఎల్ ఎస్ఎ జాగృతి సంస్థ తరపున సోమవారం నాడు కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌ను కలిసి పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. స్పందించిన కలెక్టర్ కాలుష్య నియంత్రణ అధికారులతో మాట్లాడారు. అ ప్రాంతాల్లో పరిశీలన చేయాలని ఆదేశాలు ఇచ్చారు. కాలుష్య నియంత్రణ అధికారులు తూమకుంట గ్రామంతో పాటు పారిశ్రామిక వాడలో సోమవారం నాడు గాలి నాణ్యతను పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రామాణిక విధానం ప్రకారం పరికరాన్ని ఎనిమిది గంటల పాటు నడుపుతూ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఇదే విషయంపైన ఆ ప్రాంతవాసులు చంద్రమోహన్ మాట్లాడుతూ, పారిశ్రామిక వాడలో ఉన్న స్టీల్, రసాయన పరిశ్రమలు చిమ్మే విష వాయువుతోపాటు ఆ పరిశ్రమలు వ్యర్థాలను సైతం కాలవల ద్వారా బయటకు వదలడం, మరి కొంతమంది పంట పొలాల్లోకి వేస్తున్నారన్నారు. గాలి కాలుష్యంగా ఏర్పడి తన తల్లి శ్వాసకోస వ్యాధితో మతి చెందిందన్నారు. ఇలా ఈ గ్రామంలో కాలుష్యం కారణంగా సుమారు 7 మంది మతి చెందడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. గోళాపురం గ్రామంలో ఎంతో మంది శ్వాసకోస వ్యాధితో బాధపడుతున్నారని పేర్కొన్నారు. న్యాయవాది నవేరా రెహమాన్ మాట్లాడుతూ గ్రామంలో అధికారులతో కలిసి గాలి నాణ్యతను పరిశీలన చేసే సమయంలో గాలితో పాటు నీరు సైతం కాలుష్యంగా మారి శ్వాసకోస వ్యాధితో పాటు క్యాన్సర్ వంటి అనారోగ్య సమస్యలు ఏర్పడుతున్నట్లు ప్రజలు తమ దష్టికి తీసుకొచ్చారన్నారు. పరిశీలన సమయంలో అటవీ శాఖ అనుమతి లేకుండా ఇటీవల చెట్లు నరికి వేసినట్టు, సూక్ష్మ కణాలతో కూడిన నల్ల పొగ దారిలోకి విడుదలవుతున్నట్టు అధికారులు నివేదిస్తున్నారని వివరించారు. దీనిపై నివేదికలు పూర్తిగా వచ్చిన అనంతరం న్యాయపోరాటం చేస్తామని ఆమె పేర్కొన్నారు.

తూమకుంటలో యంత్రం సహాయంతో గాలిని పరీక్షిస్తున్న అధికారులు

రక్తదానంలో విద్యార్థులు ముందుండాలి

ప్రజాశక్తి-పెనుకొండ టౌన్

విద్యార్థులు రక్తదానంపై అవగాహన కలిగి ఉండడమే కాకుండా విరివిగా రక్తదానం చేయడానికి ముందుండాలని పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జయప్ప, హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానంపై ఉన్న అపోహలు విద్యార్థులకు వివరించారు.అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. దాదాపు 28 యూనిట్లు దాకా విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జయప్ప, రెడ్ రిబ్బన్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ హరీష్ బాబు, ఆత్మీయ రక్తదాతల సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు,జాతీయ సేవా పథకం యూనిట్ల అధికారి డాక్టర్ ప్రతాప్ రక్త దానం చేసిన విద్యార్థులను అభినందించి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కాంతారావు, రామన్న, సంజీవరెడ్డి, ఆసుపత్రి సిబ్బంది సాయి, రోహిణి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో భూ సమస్య పరిష్కారం

ప్రజాశక్తి - కదిరి టౌన్

ఎన్నో ఏళ్లుగా సాగులో ఉన్నప్పటికీ రెవెన్యూ రికార్డులలో లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతుల ఆవేదనను అర్థం చేసుకొని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ చొరవ తీసుకొని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి రైతుల సమస్యను పరిష్కరించారు. దీంతో సోమవారం పుట్టపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ శ్యాంప్రసాద్ తో కలిసి రైతులకు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో భూ సమస్యలతో రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో రెవెన్యూ క్లినికల్ నిర్వహిస్తుందని చెప్పారు. అందులో భాగంగా కదిరి రూరల్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన రైతుల భూ సమస్యల్ని సెక్షన్ 22ఏ ద్వారా కేవలం 24 గంటల్లో పరిష్కరించి ఎన్ఒసికాపీలను రైతులకు అందజేసామని చెప్పారు.

కెవిపిఎస్ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ

ప్రజాశక్తి మడకశిర రూరల్

సిఐటియు జాతీయ మహాసభల నేపథ్యంలో మడకశిర పట్టణంలో సోమవారం కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కేపి రామాంజనేయులు, సరస్వతి, సునీత, టి రామాంజనమ్మ, బి సునీత, మున్సిపల్ వర్కర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వపాఠశాలకు ప్రొజెక్టర్ వితరణ

ప్రజాశక్తి-పెనుకొండ

మండలంలోని చంద్రగిరి ప్రభుత్వ పాఠశాలకు ఇస్లాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు పోతిరెడ్డి కుమారుడు కె. మంజునాథ రెడ్డి ప్రొజెక్టర్ ను వితరణ చేశారు. పాఠశాలలోని విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులను పంపిణీ చేశారు. చంద్రగిరి గ్రామానికి చెందిన మంజునాథ రెడ్డి బెంగళూరులో సాఫ్ట్వేర్ ఉద్యోగిగా పని చేస్తున్నారు. తన జన్మదినం సందర్భంగా ఆయన ఈ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గోపాల్, ఉపాధ్యాయులు రాజశేఖర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఎంకు ప్రొజెక్టర్ అందిస్తున్న మంజునాథరెడ్డి

రహదారుల భద్రత, ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ, కలెక్టర్

ప్రజాశక్తి పుట్టపర్తి రూరల్

జిల్లాలో రహదారుల భద్రత మరియు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్, ఎస్పీ సతీష్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్సు హాలులో జిల్లా స్థాయి రహదారి భద్రతా సమన్వయ సమావేశాన్ని ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో జీరో మృతి కేసులు నమోదు కావడానికి అధికారులందరూ బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. జిల్లాలోని రహదారుల్లో బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నివారణకు పూర్తి స్థాయిలో సూచిక బోర్డులు ఏర్పాటు చేసేలా కృషి చేయాలన్నారు. మలుపుల వద్ద జంగిల్ క్లియరెన్స్ లు ఎప్పటికప్పుడు చేయడం వల్ల కూడా ప్రమాదాల సంఖ్య తగ్గుతుందని ఆ మేరకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎక్కడెక్కడ అవసరమో గుర్తించి బ్లింక్లర్స్, ఫ్లాషెస్ ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా నుంచి వెళ్లే ఎన్ హెచ్ రహదారులలోని అన్ని మీడియన్ ప్రాంతాలలో లైటింగ్ ఏర్పాట్లు పెంచాలన్నారు. అదే విధంగా ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్స్, సైన్ బోర్డ్స్, సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పాలసముద్రం క్రాస్ వద్ద ట్రక్ లే బై వాడుకులోకి తీసుకురావాలని సూచించారు. ఎన్ హెచ్ వారీగా ట్రక్ లే బై ఎన్ని ఉన్నాయి, అక్కడ సూచిక బోర్డులు ఉన్నాయా లేవా అన్న వివరాలను ఎన్హెచ్, సర్వే, రెవెన్యూ, పోలీసు శాఖలు సమన్వయంగా గుర్తించి తదుపరి సమావేశంలో సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్‌లలో ప్రమాదాల నివారణకు పెద్ద పరిమాణంలో సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. రంబుల్ స్ట్రిప్స్ తప్పనిసరిగా వేయాలన్నారు. గ్రామాల నుంచి జాతీయ రహదారుల పైకి కనెక్టివిటీ రోడ్డు ద్వారా వచ్చేటప్పుడు వేగంగా ఎన్హెచ్ లోకి రాకుండా రాకుండా అక్కడ స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాల బస్సులకు రివర్స్ చేసేటప్పుడు రేర్ కెమెరా ఉండాలని నిబంధనలను చెబుతున్నాయని, ప్రతి పాఠశాల బస్సు కు రేర్ కెమెరా ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించి, ఈ మేరకు పాఠశాల యాజమాన్యం నుంచి సర్టిఫికెట్ పొందాలని డిటిసి, డిఇఒలను ఆదేశించారు. ప్రతి నెల క్రమం తప్పకుండా అన్ని స్కూల్ బస్సులను చెక్ చేయాలని సూచించారు. హెల్మెట్ లేని ప్రయాణం సురక్షితం కాదన్నారు. ప్రతి పెట్రోల్ బంక్ లో హెల్మెట్ ఉపయోగాన్ని తెలిపే సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. హెల్మెట్ వాడకంపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని అలా చేసిన వారికి జరిమానాలు విధించాలని చెప్పారు. ఈ అంశంపై రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలను జిల్లాలో విస్తృతంగా నిర్వహించాలని ఇందుకు సోషల్ మీడియాను కూడా ఉపయోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సమర్థవతమైన సిబ్బంది ఉండేలా చూడాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. జిల్లాకు అవసరమైన స్పీడ్ గన్స్ అందజేయాలని ఉన్నతాధికారులకు లేఖ సిద్ధం చేయాలని జిల్లా రవాణా శాఖ అధికారికి సూచించారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు.ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ మాట్లాడుతూ ఈ ఏడాది జనవరి నుంచి నవంబర్ మాసాంతం వరకు జిల్లాలో 518 ప్రమాదాలు జరుగగా, 314మంది మృతి చెందారని, 288 ప్రాణాంతక కేసులు, 230 ప్రాణాంతకం కానివి, 580మంది గాయపడినట్లు తెలిపారు. ప్రమాదాల నివారణకు సైన్ బోర్డ్స్, రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో లైసెన్సు సస్పెండ్ చేయాల్సిన వాటిని డిటిసికి పంపాలని ఎస్డిపిఒ లను ఆదేశించారు. హిట్ అండ్ రన్ కేసులకు సంబంధించి కూడా కారణాలను విశ్లేషించి నివేదికలు రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో డిటిసి కరుణ సాగర్ నాయుడు, ఆర్డీవోలు సువర్ణ, మహేష్, వివిఎస్ శర్మ, ఆనందకుమార్, ఆర్ అండ్ బి ఎస్ఈ, ఎన్‌హెచ్ అధికారులు, డీఎస్పీలు, డిఎంహెచ్ఓ, డీఈవో, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి - మడకశిర రూరల్

ప్రజాశక్తి 2026 సంవత్సరం డైరీని మడకశిర మాజీ ఎంపీపీ అశ్వత్థామప్ప సోమవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావటంతో ప్రజాశక్తి దినపత్రిక చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి పెనుకొండ డివిజన్ ఇన్‌ఛార్జి తిమ్మప్ప, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ

ప్రజాశక్తి - గాండ్లపెంట

ఉపాధి హామీ పథకం కింద కోటి రూపాయల అంచనా వ్యయంతో మండల కేంద్ర సమీపంలో ఉన్న చిన్నమిట్ట వద్ద నుంచి పోద్దిరెడ్డిపల్లి వరకు చేపట్టిన తారు రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం భూమిపూజ చేశారు. ఎంపీడీవో రామకృష్ణ, పిఆర్ జేఈ రెడ్డి వరప్రసాద్, ఎంపీపీ జి సోమశేఖర్, టిడిపి మండల కన్వీనర్ వెంకట ప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుంచి రోడ్డు లేక ఇబ్బందులు ఎదుర్కోవడంతో సమస్యను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఉపాధి హామీ పథకం కింద కోటి రూపాయలు నిధులతో రెండు కిలో మీటర్ల రోడ్డు నిర్మాణ పనులను చేపడుతున్నామన్నారు. ఈ పనులు వెంటనే పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ పి రామానుజన్ రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు వెంకట రమణారెడ్డి, ఉపసర్పంచి లక్ష్మం నర్సారెడ్డి, మాజీ సర్పంచ్ కాకర్ల రవీందర్ రెడ్డి, రవీంద్రారెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు

ఒక రోజు ముందుగానే పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

జనవరి 2026 మాసానికి సంబంధించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను డిసెంబర్ 31నే పంపిణీ చేపట్టనున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పుట్టపర్తి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతులమీదుగా ఈనెల 31నే పింఛన్ల పంపిణీ చేపట్టనున్నారు.

అన్నదానం

ప్రజాశకి - బత్తలపల్లి

అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని ధర్మవరం రూరల్ సీఐ ప్రభాకర్, బత్తలపల్లి ఎస్ఐ. సోమశేఖర్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని ఆర్డీటి ఆసుపత్రి వద్ద రోగులకు అన్నదాన కార్యక్రమాన్ని శ్రీసత్యసాయి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నామాల శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. నామాల శంకర్ మాట్లాడుతూ ఇక నుంచి ప్రతి సోమవారం ఆర్డీటి ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఎక్కడి నుంచో సుదూర ప్రాంతాల నుంచి ఆసుపత్రికి వచ్చే రోగులకు, వారి అటెండర్లకు అన్నదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య. సహాయ కార్యదర్శి వెంకటరమణ, దర్మవరం పట్టణ అధ్యక్షులు వెంకటేష్, ఉపాధ్యక్షులు రవి. తిరుపాలు, కొండయ్య, నరసింహులు, లక్కీ తదితరులు పాల్గొన్నారు.

పంటకోత ప్రయోగాలు

ప్రజాశకి - బత్తలపల్లి

ఖరీఫ్ సీజన్ లో వేరుశనగ పంటతో పాటు కంది పంటను రైతులు సాగు చేశారు. కంది పంటలో పంటకోత ప్రయోగాలను బత్తలపల్లి మండలంలో సోమవారం ప్రారంభించారు. మండలంలోని ఈదుల ముష్టూరు గ్రామంలోని లక్ష్మీనారాయణచౌదరి పొలంలో కంది పంటకోత ప్రయోగాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ గణాంకాధికారి కెఎస్ లక్ష్మీనరసింహాశర్మ, సంజీవపురం వీహెచ్చీ సాయిగురుచరిత్, ఇన్సూరెన్స్ అధికాఫీ మహేష్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు సహకారం

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని ముదిరెడ్డిపల్లి లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం ఐడిబిఐ బ్యాంక్ హిందూపురం బ్రాంచ్ తన సహకారం అందజేసింది. ఈ మేరకు పాఠశాల హెచ్ఎం కు కంప్యూటర్లు, బీరువాలు, టేబుల్ తదితర పరికరాలను సోమవారం అందించారు. ఎమ్మెల్యే బాలకృష్ణ పిఏ బాలాజీ చేతుల మీదుగా వాటిని అందజేశారు. పాఠశాల హెచ్ఎం సుధారాణి మాట్లాడుతూ, బ్యాంకు వారు అందించిన సహకారం వల్ల విద్యార్థులకు ఆధునిక విద్యా వసతులు కల్పించినట్లు అయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మహాలక్ష్మి, బ్యాంక్ మేనేజర్ మహేష్, పాఠశాల పూర్వ విద్యార్థులు బాబా ఫక్రుద్దీన్, శ్రీనివాస్ రెడ్డి, రంగనాయకులు, మల్లికార్జున, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

ప్రజాశక్తి గోరంట్ల

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని కోరుతూ పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయల, జూనియర్ కళాశాల, ఎస్‌విఎం డిగ్రీ కళాశాల విద్యార్థులు సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ భక్తవత్సలం మాట్లాడుతూ డ్రగ్స్ తీసుకోవడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఎన్ఎస్ఎస్ పిఒలు ఆజాద్, బాలమోహన్, అధ్యాపకులు అరవింద్, నందగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

సేవాతత్వాన్ని అలవర్చుకోవాలి

ప్రజాశక్తి - చిలమత్తూరు

సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని, విద్యార్థి దశ నుంచే ఇతరులకు సహాయం చేసే మనస్తత్వం పెంపొందించుకోవాలని మండలంలోని వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం జనార్థన్ సూచించారు. ఈ మేరకు పాలసముద్రానికి చెందిన బాలరాజు, లక్ష్మీ దంపతులు ప్రస్తుతం బెంగళూరులో స్థిరపడి, సేవా భావనతో ముందుకు వచ్చి మండలంలోని వీరాపురం పంచాయతీ పరిధిలోని వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వందమంది విద్యార్థులకు స్వెటర్లు సోమవారం పంపిణీ చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు గ్రామీణ విద్యార్థుల్లో మానవీయ విలువలు, సమాజ పట్ల బాధ్యతను పెంపొందిస్తాయని ఈసందర్భంగా హెచ్ఎం పేర్కొన్నారు. చలికాలంలో విద్యార్థులకు ఉపయోగపడేలా ఈ సహాయాన్ని అందించడం అభినందనీయమని ఉపాధ్యాయులు ప్రశంసించారు. ఈ సందర్భంగా బాలరాజు, లక్ష్మీ మాట్లాడుతూ. విద్య ద్వారా పొందిన జ్ఞానం తిరిగి సమాజానికి సేవగా మారినప్పుడే నిజమైన ప్రతిఫలం లభిస్తుందని అన్నారు. విద్యా సామగ్రితో పాటు దేవాలయాలు, పేదల అవసరాల కోసం కూడా తమవంతు సహాయం అందిస్తుంటామని వారు చెప్పారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు గ్రామీణ విద్యార్థుల్లో సేవా భావాన్ని పెంపొందించడమే కాకుండా, సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పురుషోత్తం రెడ్డి, కనుముక్కల సోము, సుంకు శివప్ప తదితరులు పాల్గొన్నారు.

పంపిణీ చేసిన స్వెటర్లతో విద్యార్థులు, దాతలు బాలరాజు, లక్ష్మీ దంపతులు

అర్థాంతరంగా ఆగిన నిర్మాణ పనులు

ఆగిన ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులు

ప్రజాశక్తి - కొత్తచెరువు

కొత్తచెరువులోని సత్యసాయి ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో క్రీడాకారుల కోసం తొమ్మిది సంవత్సరాల క్రితం ప్రారంభించిన ఇండోర్ స్టేడియం పనులు అర్ధాంతరంగా ఆగాయి. 2016 సంవత్సరంలో అప్పటి టిడిపి ప్రభుత్వం రూ. 1. 50 కోట్లతో ఇండోర్ స్టేడియం నిర్మాణం పనులు ప్రారంభించింది. కాంట్రాక్టర్ ఆ పనులను పునాదుల వరకు పూర్తి చేశారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో వాటి పనులను అక్కడితో ఆపేశారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రభుత్వాలు మారినా నిర్మాణం పనులు అలాగే ఉండిపోయాయి. ఇప్పుడు పునాదులు, పిల్లర్ల కడ్డీలు కూడా శిథిలావస్థకు చేరుకున్నాయి. కంప చెట్లు పెరిగిపోయాయి. జూలై నెలలో జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రుల ఈ సమావేశానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వి చ్చేశారు. ఆ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఈ స్టేడియానికి నిధులు మంజూరు చేయాలని కోరగా రూ. 2 కోట్లు ప్రకటించారు. అది జరిగి ఆరు నెలలు అవుతున్న నిధులు మంజూరు కాలేదు. ఇప్పటికైనా పాలకులు స్పందించి నిధులు మంజూరు చేయించి ఇండోర్ స్టేడియం నిర్మాణాన్ని పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సిఐటియు

నిరసన కార్యక్రమంలో నాయకులు, కార్మికులు

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

ధర్మవరం పురపాలక సంఘంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని వారి సమస్యలు పరిష్కరించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా జిల్లా సిఐటియు ఉపాధ్యక్షుడు అయూబ్ ఖాన్, మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ మస్టర్ పాయింట్ మూడవ డివిజన్లో లేదని అన్నారు. పురపాలక సంఘంలోని పారిశుధ్య విభాగంలో 250 మంది పారిశుధ్య కార్మికులు విధులు నిర్వర్తిస్తున్నారని అన్నారు. కార్మికులకు వార్డుల వారిగా పని విభజించడంలో భాగంగా, ధర్మవరం మున్సిపాలిటీలో నాలుగు మస్టర్ డివిజన్లుగా ఏర్పాటుచేశారన్నారు. ఒకటో డివిజన్ శివానగర్లోని దిమ్మెల సెంటర్ వద్ద, 2వ, డివిజన్ పాత మున్సిపల్ ఆఫీస్ వద్దగల కోటా స్కూల్ వెనకాల, 3వ, డివిజన్ కొత్తపేట ఉషోదయ స్కూల్ వద్ద, 4వ,డివిజన్ ఇందిరా నగర్ లోని వాటర్ ట్యాంక్ వద్ద ఉన్నాయని అన్నారు. అయితే మూడవ డివిజన్ లో పనిచేస్తున్న కార్మికులకు మస్టర్ ఆఫీసు లేదన్నారు. ఎండకాలమైన, వర్షాకాల మైన, చలికాలం అయినా, రోడ్లోనే కార్మికులకు మస్టర్ వేస్తూ పనులకు పంపించడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. మిగతా మూడు డివిజన్లలో మస్టర్ ఆఫీసులున్నా టాయిలెట్ సదుపాయం లేదని, కనీసం తాగునీటి సౌకర్యం కూడాలేదని, ఎటువంటి సదుపాయాలు లేకపోవడం వల్ల ఉదయం 5:20.గం. మస్టర్ వేయడానికి వచ్చే మహిళా కార్మికులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కనీస వసతులు ఏర్పాటు చేయాలని పట్టణ జనాభా ప్రాతిపదికన కార్మికుల సంఖ్యను పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా మూడవ డివిజన్ నందు మస్టర్ఆఫీస్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా కరోనా అడిషనల్ కార్మికులకు నెలనెలా ఐదవ తేదీలోపు వేతనాలు చెల్లించాలని కౌన్సిల్ తీర్మానం చేసిన ప్రకారంగా వారికి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మికులకు రక్షణ పరికరాలు ఎప్పటికప్పుడు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

న్యాయం చేయండి

ప్రజాశక్తి-సోమందేపల్లి

ఎలాంటి అనుమతి లేకుండా తమ సొంత భూమిని ప్రైవేటు కంప్రెషన్ గ్యాస్ కంపెనీ అక్రమించిందని ఈ విషయంతో తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు కోరారు. ఈ మేరకు వారు సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని తుంగోడు రెవిన్యూ పొలంలో సుమారు వెయ్యి ఎకరాలు పొలాన్ని కేటాయించడంతో సంబంధిత ప్రైవేట్ కంపెనీ చదును చేయడం ప్రారంభించిందన్నారు. అయితే చిన్న బావయ్య పల్లి తదిత రైతులకు ప్రభుత్వం పట్టాదారు పాసుపుస్తకం ఇచ్చిన భూముల్లో కంపెనీ వారు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కనీసం సమాచారం తెలుపకుండా తమ పొలాలను చదును చేస్తున్నారని వాపోయారు. స్పందించిన రెవిన్యూ అధికారులు పరిశీలన చేసి పనులు ప్రారంభిస్తామని ప్రస్తుతం పనులు నిలిపివేస్తామనిహామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు నరసమ్మ ,ఆదెమ్మ, నాగరాజు, రాజగోపాల్, గంగాద్రి తదితరులు పాల్గొన్నారు.

తమ సమస్యను వివరిస్తున్న రైతులు

8న మహాధర్నా : రైతుసంఘం

ప్రజాశక్తి - తాడిమర్రి

మండలంలో రైతు సమస్యలపై జనవరి 8వ తేదీన తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని ఎపి రైతుసంగం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న కోరారు. సోమవారం మండలంలోని సాయిబాబా గుడి ఆవరణంలో ఏపీ రైతు సంఘం మండల కమిటీ సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా పెద్దన్న మాట్లాడుతూ మండలంలోని దాదాపు 30 గ్రామాలలో రకరకాల పండ్ల తోటలను రైతులు సాగు చేశారన్నారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలకు నీరందించలేక నష్టపోయారన్నారు. ఈనేపథ్యంలో మండలంలోని రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జనవరి 8న తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎపి రైతుసంఘం ఆధ్వర్యంలో మహాధర్నాను నిర్వహిస్తున్నామన్నారు. ఈ ధర్నాకు మండలంలోని రైతులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రైతుసంఘం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్ రెడ్డి, మొదలగుంట ఆరువేటి కాటమయ్య, శంకర్, రామకృష్ణారెడ్డి, రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

సమావేశంలో పాల్గొన్న నాయకులు

ప్రజారోగ్యమే ప్రధాన ధ్యేయం

వైద్య రథం వద్ద స్థానిక నాయకులు

ప్రజాశక్తి-హిందూపురం

ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించడమే ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ధ్యేయమని టిడిపి నాయకుల పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని తొమ్మిదవ వార్డు శ్రీకంఠపురంలో ఎన్టీఆర్ ఆరోగ్య రథం ఆధ్వర్యంలో స్థానికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఎమ్మెల్యే నేతృత్వంలో ఈ శిబిరం ఏర్పాటు చేసినట్లు వార్డు కౌన్సిలర్ దుర్గ మంజుల, టిడిపి నాయకులు నవీన్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు ఉచితంగా బీపీ, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించారు. అనంతరం అవసరమైన ఉచిత మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి దుర్గ నవీన్, సీనియర్ నాయకులు ప్రసాద్, యువ నాయకులు దుర్గ నాని, సురేంద్ర బాబు, ఫైరోజ్, మూర్తి, అబ్దుల్ అలీం, చంద్ర, రాజు, శ్రీనివాస్, నాగేంద్ర, షాకీర్, శివ, గోవింద తదితరులు పాల్గొన్నారు.

నగర పంచాయతీ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మడకశిర టౌన్

మడకశిర నగర పంచాయతీ అభివృద్ధికి అధికారులు కౌన్సిలర్లు పనిచేయాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు సూచించారు. సోమవారం నగర పంచాయతీ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నగర పంచాయతీ చైర్మన్ నరసింహరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ నగర పంచాయతీ పరిధిలో వివిధ పనుల నిమిత్తం రెండు కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయన్నారు. వాటికి ప్రతిపాదన సిద్ధం చేసి టెండర్లు పిలవాలని ఆదేశించారు. ముఖ్యంగా రాబోవు వేసవిని దృష్టిలోఉంచుకొని నగర పంచాయతీ పరిధిలో నీటి సమస్య తలెత్తకుండా సమన్వయంతో కౌన్సిలర్లు అధికారులు పనిచేయాలన్నారు నీటి సమస్య, మురుగుకాలువల నిర్మాణం తదితరవ వాటిపై కౌన్సిలర్లు ఎప్పటికప్పుడు అధికారులతో సంప్రదించి సమన్వయంతో ముందుకు వెళ్లాలన్నారు. పాత విద్యుత్ స్తంభాల మార్పునకు విద్యుత్ అధికారులు ప్రతిపాదన సిద్ధం చేయాలన్నారు. గత కౌన్సిల్లో తీర్మానం చేసిన పనులపై సమీక్షించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వక్కలిగా చైర్మన్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథం కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

కేక్ కట్ చేస్తున్న నాయకులు

భావితరాల భవిష్యత్తే లక్ష్యం

ప్రజాశక్తి - బుక్కపట్నం

భావితరాల భవిష్యత్తే జనసేన పార్టీ లక్ష్యం అని ఆ పార్టీ రాష్ట్ర డైరెక్టర్లు పత్తి చంద్రశేఖర్, భవాని రవికుమార్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో జనసేన పార్టీ కార్యాలయాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులతో కలసి గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం తెరు కూడలిలో ఏర్పాటు చేసిన జనసేన పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ భావితరాల బంగారు భవిష్యత్తు కోసం పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించి నైతిక విలువలు సిద్ధాంతలతో పార్టీని నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి అబ్దుల్, మార్కెట్‌యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్, మండల కన్వీనర్ జయరాం, టౌన్ కన్వీనర్ దాసరి శ్రీనివాసులు, యువ నాయకుడు తోట అనిల్ కుమార్, మన్సూర్, సంకు మహేష్, రాయల్ రమణ, ఆరు మండలాల జనసేన కన్వీనర్లు, కూటమి నాయకులు కురవ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, మాజీ సర్పంచి సాకే యశోద, టౌన్ కన్వీనర్ కేశప్ప, పెద్ద సంఖ్యలో జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

హత్య కేసులో నిందితులు అరెస్టు

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పట్టణంలో ఇటీవల ఓ సెల్ ఫోన్ విషయమై కర్నాటక ప్రాంతానికి చెందిన వ్యక్తిని హత్యచేసిన కేసులో 8 మంది నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు వన్ టౌన్ సీఐ రాజగోపాల్ నాయుడు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిఐ మాట్లాడుతూ కర్నాటక రాష్ట్రం తుమకూరు జిల్లా మిడిగేసి మండలం చంద్రబావి నగర్ కు చెందిన మహిపాల్ అనే వ్యక్తి గత మూడేళ్లుగా హిందూపురంలో వాటర్ ట్యాంకర్ డ్రైవర్‌గా పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇతను రోజువారీ పని చేసుకుని హిందూపురం పట్టణంలో ఉన్న సాయి కిరణ్ బెడ్డింగ్ సెంటర్‌లో పడుకునేవాడు. ఈ నెల 23వ తేదీ వాసు కుమార్ అనే వ్యక్తి ఇదే బెడ్డింగ్ సెంటర్‌కు వచ్చి నిద్రించాడు. ఉదయం లేవగానే అతను మొబైల్ ఫోన్ కనబడలేదు. దీంతో పక్కనే బెడ్ లో పడుకున్న వాటర్ ట్యాంకర్ డ్రైవర్ మహిపాల్‌పై అనుమాన పడ్డాడు. వెంటనే వాసు కుమార్ బెడ్డింగ్ సెంటర్ లో ఉన్న సురేష్, దాసరి బాలాజీ, బాలకృష్ణ అనే వారితో పాటు మరో నలుగురు కలిసి మహిపాల్ అనే వ్యక్తితో మొబైల్ ఫోన్ విషయంలో గొడవపడ్డారు. అంతటితో ఆగకుండా 24వ తేదీ మధ్యాహ్నం వరకు వాసు కుమార్ తో పాటు మరో ఏడుగురు మద్యం సేవించి మహిపాల్ ను చిత్రహింసలు చేశారు. వారి దెబ్బలు తట్టుకోలేక మహిపాల్ మొబైల్ ఫోను వేరే వ్యక్తికి కుదువ పెట్టానని తెలిపాడు. దీంతో వెంటనే మహిపాల్ ను తీసుకొని వాసు కుమార్ అతనితోపాటు మరి కొంతమంది హిందూపురం పట్టణంలో కుదవ పెట్టిన చోటికి వెళ్లి అడిగారు. అక్కడ ఎలాంటి మొబైల్ ఫోన్ లేదని తెలియడంతో అతనిని అక్కడే మరోసారి కొట్టగా తాను సెల్ ఫోన్ తీసుకోలేదని, తనకు తెలియదని చెప్పాడు. అనంతరం వారు బెడ్డింగ్ సెంటర్ కు వచ్చి మహిపాల్ ని చితకబాదారు. రాడ్ తో మహిపాల్ నుదిటిపై కొట్టడంతో కొద్దిసేపటికి మృతి చెందాడు. ఆ సెంటర్ లో ఉన్న వ్యక్తులు వెంటనే వన్ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. సీఐ రాజగోపాల్ నాయుడు తో పాటు సిబ్బంది అక్కడికి వెళ్లి మహిపాల్ హత్యకు గల కారణాలను సేకరించారు. హత్య చేసే పరారైన ఎనిమిది మంది నిందితులను గుడ్డం ధోబీఘాటు వద్ద అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు. ఇందులో భాగంగా వన్ టౌన్ పోలీసులు ఉన్నతాధికారుల సూచన మేరకు హిందూపురం పట్టణంలో నిందితులను ఊరేగింపుగా తీసుకువెళ్లి బెడ్డింగ్ సెంటర్ నుంచి ఎక్కడెక్కడికే వెళ్లారని అంశంపై సీన్ రిక్రియేషన్ చేసినట్టు తెలిపారు. నిందితులు ఎనిమిది మందిని కోర్టులో హాజరు పరుస్తున్నట్లు సీఐ వివరించారు. ఈ సమావేశంలో సిఐలు అబ్దుల్ కరీం, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

పోక్సో కేసులో నిందితుడికి జైలు

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

ధర్మవరం రూరల్ గొట్లూరు గ్రామంలో ఆరు నెలల క్రితం జరిగిన ఘటనలో నమోదైన పోక్సో కేసులో న్యాయస్థానం నిందితుడికి ఐదు సంవత్సరాలు జైలు శిక్ష తోపాటు 6వేల రూపాయల జరిమానా విధించింది. మైనర్ బాలిక ప్రయివేటు పార్ట్స్‌ను తన మొబైల్‌లో ఫోటోలు తీసి అసభ్యంగా ప్రవర్తించాడన్న ఫిర్యాదు మేరకు ధర్మవరం రూరల్ గరుడంపల్లికి చెందిన నరసింహులుపై అప్పట్లో రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. ఈ కేసుపై కోర్టులో విచారణ జరగగా న్యాయస్థానం సోమవారం తీర్పు వెల్లడించింది. ఫోక్సో కేసులో న్యాయస్థానం నిందితుడికి ఐదు సంవత్సరాలు జైలు శిక్ష తోపాటు 6వేల రూపాయల జరిమానా విధించింది. అదేవిధంగా బాధిత బాలికకు ప్రభుత్వం తరపున 75 వేల రూపాయలు నగదును ఇవ్వడం జరిగిందని డిఎస్పి హేమంత్ కుమార్ తెలిపారు. ఇన్స్టెక్టర్ ఆఫ్ పోలీస్ ప్రభాకర్ ఆధ్వర్యం లో అనంతపురం పి పి లక్ష్మీనారాయణ, లైజనింగ్ ఆఫీసర్ శ్రీనివాసులు, సకాలంలో సాక్షులని హాజరు పరిచి శిక్ష పడేలా చేసిన ధర్మవరం రూరల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు , కోర్టు హెడ్ కానిస్టేబుల్ రామాంజనేయులు, అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అభినందించారు.

వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

ధర్మవరం మండలం తుంపర్తి గ్రామానికి చెందిన మనోహర్(26) సోమవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సోమవారం గ్రామంలో తన ఇంటి సమీపంలో పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో గమనించిన కుటుంబ సభ్యులు ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం నిమిత్తం అనంతపురం తీసుకెళుతుండగా బత్తలపల్లి సమీపంలో మృతిచెందాడు. మనోహర్ కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడని అతనికి భార్య మమత, ఒక కొడుకు ఒక కూతురు ఉన్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి విద్యార్థి మృతి

ప్రజాశక్తి - కొత్తచెరువు

మండల పరిధిలోనే తలమర్ల గ్రామానికి చెందిన విద్యార్థి ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. గ్రామానికి చెంఇన శేఖర్, కుమారుడు చరణ్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకుంటున్నాడు. సోమవారం పాఠశాలకు వెళ్లిన చరణ్ పాఠశాల ముగిసిన తరువాత బహిర్భూమికి వెళ్లాడు. ఈ క్రమంలో బావిదగ్గరకు వెళ్లిన చరణ్ ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. విషయం తెలిసిన పోలీసులు ఘటనాస్థలానికి చేరుకునానరు. ఫైరింజన్, మోటార్ల ద్వారా బావిలోని నీటిని తోడి చరణ్ మృతదేహాన్ని బయటకు తీశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మారుతి శంకర్ తెలిపారు.

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - తనకల్లు

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో సోమవారం ప్రజాశక్తి దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల పరిపాలన అధికారి రామా నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాశక్తి దినపత్రిక వాస్తవాలను ప్రజల ముందు ఉంచుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో తన వంతు కృషి చేస్తోందన్నారు. ఈ పత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ మురళి శ్రీనివాసులు పంచాయతీ కార్యదర్శులు కృష్ణమూర్తి, చంద్ర నాయక్, టెక్నికల్ అసిస్టెంట్ మహేష్ ప్రజాశక్తి విలేకరి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీపై అవగాహన

ప్రజాశక్తి - అమరాపురం

మండల కేంద్రంలోనిహేమ మండల సమాఖ్య భవనంలో అధ్యక్షురాలు సుజాతమ్మ అధ్యక్షతన గ్రామైక్య సంఘాల మహిళలకు యానిమేటర్లకు ఫిజియోథెరపీ గురించి అవగాహన కల్పించినట్లు ఏపీఎం ముత్యాలప్ప తెలిపారు. ఈ సమావేశానికి ఫిజియోథెరపీ డాక్టర్లు సంతోష్ కుమార్, రమేష్ హాజరై ఫిజియోథెరపీ గురించి అవగాహన కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు భాస్కర్, నాగరాజ్, గోపాల్, వీరేష్, ఎఫ్‌పిఒ శ్రీనివాసు, అకౌంటెంట్లు వరలక్ష్మి, కెంచమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు రీ సర్వేపై గ్రామసభ

ప్రజాశక్తి - కొత్తచెరువు

కొత్తచెరువు రెవెన్యూ పొలంలోనే భూముల రీసర్వేపై మంగళవారం గ్రామసభ నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ బాలాంజనేయులు తెలిపారు రెవెన్యూ పొలంలో భూములు ఉన్న రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు. రీసర్వేపై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

జాతీయ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర సహాయక కార్యదర్శిగా కె.శబరీష్

ప్రజాశక్తి-పెనుకొండ టౌన్

జాతీయ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర సహాయక కార్యదర్శిగా పెనుకొండకు చెందిన కె. శబరీష్‌ని నియమించినట్లు ఫెడరేషన్ రాష్ట్ర నాయకత్వం ప్రకటించింది. ఈ నియామకానికి సంబంధించి రాష్ట్ర అధ్యక్షులు డా. కోనా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి గొంతల్ల రామ్మోహనరావు, ట్రెజరర్ సుబ్బరాయుడు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కె. శబరీష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వైశ్య సమాజ అభివృద్ధి, సంఘ విస్తరణ,సామాజిక సేవా కార్యక్రమాల అమలు కోసం పూర్తి నిబద్ధతతో పనిచేస్తానని తెలిపారు.

ప్రజలతో మాట్లాడుతున్న ఎపిఎస్‌పిడిసిఎల్ సిఎండి శివశంకర్ తోలేటి

డయల్ యువర్ ఎపిఎస్‌పిడిసిఎల్ సిఎండికి 50 వినతులు

ప్రజాశక్తి-అనంతపురం

ఎపిఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'డయల్ యువర్ సిఎండి' కార్యక్రమంలో 50 వినతులు అందినట్లు సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. సంస్థ పరిధిలోని తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, అన్నమయ్య, కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను విన్నవించారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరులో జాప్యం, విద్యుత్ లైన్ మార్పు, లో-ఓల్టేజ్ సమస్య, ట్రాన్స్ ఫార్మర్ల సామర్థ్యం పెంపు, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, బిల్లింగ్ తదితర సమస్యలు వీటిలో ఉన్నాయి. అనంతరం సిఎండి మాట్లాడుతూ విద్యుత్ సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. దీర్ఘకాలిక విద్యుత్ సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ కె.గురవయ్య, డైరెక్టర్, ఫైనాన్స్ (ఎఫ్‌ఎపి) కె.రామమోహన్‌రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు పిహెచ్.జానకిరామ్, జె.రమణాదేవి, కె.ఆదిశేషయ్య, ఎం.మురళీకుమార్, ఎం.ఉమాపతి, జనరల్ మేనేజర్లు కృష్ణారెడ్డి, రామచంద్రారావు, చక్రపాణి, సురేంద్రరావు, భాస్కర్‌రెడ్డి, జగదీష్, ప్రసాద్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

హద్దులు మీరితే కఠిన చర్యలు : సిఐ

ప్రజాశక్తి-శింగనమల

నూతన సంవత్సర వేడుకల పేరుతో హద్దులు మీరి ప్రవర్తించి మండల వ్యాప్తంగా ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ కౌలుట్లయ్య సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు డిసెంబర్ 31వతేదీన సాయంకాలం 4 నుంచి జనవరి 1వతేదీ ఉదయం 9 గంటల వరకూ హోటళ్లు, రెస్టారెంట్లు, డాబాలు, మద్యం దుకాణాలను మూసివేయాలన్నారు. న్యూ ఇయర్ అంటూ రోడ్లపైకి వచ్చి, మద్యం తాగడం, ద్విచక్ర వాహనాలు తిప్పడం, మద్యం తాగి ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. పోలీస్ వ్యవస్థ నిబంధనలను ప్రజలు తూచా తప్పకుండా పాటించాలన్నారు. శింగనమల సర్కిల్ పరిధిలోని శింగనమల, గార్లదిన్నె, నార్పల మండలాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, అల్లర్లకు తావు లేకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేశామన్నారు. విషయాన్ని ప్రజలు, యువకులు, యువత, తల్లిదండ్రులు గమనించి పోలీసు వ్యవస్థ ఇచ్చిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు.

మరుగుదొడ్లు నిర్మించాలని వినతి

ఎంపిడిఒకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

మండల కేంద్రంలో మరుగుదొడ్లు నిర్మించాలని సిపిఎం ఆధ్వర్యంలో ఎంపిడిఒ బారెన్‌సాహెబ్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి దస్తగిరి మాట్లాడుతూ మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి పెద్దవడుగూరుకు వస్తుంటారన్నారు. దీంతో మరుగుదొడ్లు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా మహిళల బాధలు వర్ణణాతీతంగా ఉన్నాయన్నారు. కావున వెంటనే మరుగుదొడ్లు నిరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు నారాయణస్వామి, మైనారిటీ నాయకులు మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి ఆలయం నిర్మాణానికి స్థలం కేటాయించాలి

ప్రజాశక్తి-శింగనమల

మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని అయ్యప్ప స్వామి భక్తమండలి సభ్యులు కోరారు. ఈమేరకు సోమవారం మండల కేంద్రంలోని కార్యాలయంలో తహశీల్దార్ శేషారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదేళ్ల నుంచి అయ్యప్ప స్వామి భక్తులు ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారన్నారు. అయితే అయ్యప్ప స్వామి ఆలయం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున ఆలయ నిర్మాణానికి స్థలం మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శింగనమల అయ్యప్ప భక్తమండలి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న అయ్యప్పస్వామి భక్తులు

తాడిపత్రి గ్రీవెన్స్‌లో పాల్గొన్న ట్రైనీ కలెక్టర్

ప్రజలతో మాట్లాడుతున్న ట్రైనీ కలెక్టర్ సచిన్‌రహార్

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

మండలంలో ఆలూరు గ్రామంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సచిన్‌రహార్ పాల్గొని ప్రజల ఉనంచి వినతులను స్వీకరించారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సచిన్ రహార్ ఆప్యాయంగా అందరినీ పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి రూరల్ సీఐ శివగంగాధర్‌రెడ్డి పాల్గొన్నారు.

అరటి పంట పరిశీలన

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

తాడిపత్రి డివిజన్ పరిధిలోని ముచ్చుకోట, రావివెంకటాంపల్లి గ్రామాల్లో రైతులు సాగు చేసిన అరటి పంటను నాబార్డు అధికారులు సోమవారం పరిశీలించారు. ఇందులో భాగంగా అరటి సాగులో మెళకువలను రైతులకు వివరించారు. అదేవిధంగా సాగు చేసుకున్న అరటిని మార్కెటింగ్ చేసుకునే విధివిధానాలను ఢిల్లీ నుంచి విచ్చేసిన నాబార్డ్ టీం అధికారులు రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ వ్యవసాయ అధికారి లక్ష్మానాయక్, అధికారులు అనురాధ, నవీన్‌కుమార్, రవీంద్ర, నారాయణస్వామి, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

అరటి రైతులతో మాట్లాడుతున్న నాబార్డ్ అధికారులు

ప్రజలకు అందుబాటులో ఉంటా

టిడిపి అనంతపురం పార్లమెంట్ ఉపాధ్యక్షులు ప్రసాద్



ప్రసాద్‌ను సన్మానిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-బెలుగుప్ప

ప్రజలకు అందుబాటులో ఉంటూ అర్హులకు సంక్షేమ పథకాలు అందించడంతోపాటు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టిడిపి అనంతపురం పార్లమెంట్ ఉపాధ్యక్షులు ప్రసాద్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో టిడిపి నాయకులు తగ్గుపర్తి రాధాకృష్ణ అధ్యక్షతన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ మంత్రి పయ్యావుల కేశవ్ సోదరుల సహకారంతో టిడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షులుగా నియమితులైనట్లు తెలిపారు. పయ్యావుల సోదరులకు జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో నరసాపురం మురళీ, దుద్దేకుంట వైస్ ఎంపిపి తిమ్మప్ప, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, పెద్దతిప్పయ్య, నారాయణస్వామి, పవన్‌కుమార్, సునీల్, రామ్మోహన్ చౌదరి, గ్రామ కమిటీ అధ్యక్షులు పాలెప్ప, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదుకోండి.. సారూ..

చోరీకి గురైన గొర్రెలు
ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం..
ఆదుకోవాలని బాధిత కుటుంబం వేడుకోలు

ప్రజాశక్తి-కుందుర్పి

బాధితురాలు శ్రీదేవి

'నిరుపేదలం.. ఉన్న పుస్తెలను అమ్ముకుని గొర్రెలు తెచ్చుకుని మేపుకుంటూ జీవనం సాగించేవారం.. ఉన్నట్టుండి గుర్తు తెలియని వ్యక్తులు గొర్రెలను చోరీ చేసి దిక్కు లేని వాళ్లను చేశారు... కుటుంబ పోషణ భారమైంది... ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం ఆదుకోండి..' అంటూ ఓ బాధిత కుటుంబం వేడుకుంటోంది. వివరాల్లోకి వెళ్తే... మండల కేంద్రానికి చెందిన చాకలి శ్రీదేవి కుటుంబం తనకున్న బంగారాన్ని తాకట్టు పెట్టి 16 గొర్రెలను తెచ్చుకుని మేపుకుంటూ జీవనం సాగించేది. అయితే మూడు రోజుల క్రితం తమ ఇంటి వద్ద షెడ్డులో ఉంచుకున్న గొర్రెలను గుర్తుతెలియని దుండగులు దొంగలించారు. తెల్లవారు జామున గమణించిన కుటుంబ సభ్యులు లబోదిబోమన్నారు. ఉదయం పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుతో స్పందించిన ఎస్ఐ ఘటనా స్థలం నుంచి సుమారు 20 కిలోమీటర్ల వరకూ అందుబాటులో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించారు. అయినా దొంగల ఆచూకీ లభించలేదు. ఇంతలోపే ఉన్న ఎస్ఐ బదిలీ అయ్యారు. కూలినాటి చేసుకుని జీవించే తాము గొర్రెలను మేపుకోవడమే జీవనాధారమని, అలాంటి జీవనాధారాన్ని గుర్తు తెలియని దుండగులు దోచుకున్నారని శ్రీదేవి వాపోతోంది. గొర్రెల చోరీతో సుమారు రూ.1.50లక్షల వరకూ నష్టపోయామని తెలిపింది. అంతేగాకుండా జీవనాధారం కోల్పోయామన్నారు. దీంతో పూట గడవని స్థితిలో ఉన్నట్లు ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ఎమ్మెల్యే సురేంద్రబాబు స్పందించి ఆదుకోవాలని వేడుకుంటోంది. ఇప్పటికైనా పోలీసులు స్పందించి గొర్రెలను చోరీ చేసిన నిందితులను పట్టుకుని ఆదుకోవాలని శ్రీదేవి కోరుతోంది.

ఉత్తర ద్వార దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు

ప్రజాశక్తి-రాయదుర్గం

వైకుంఠ ఏకాదశి సందర్భంగా పట్టణంలోని కోటలో వెలసిన ప్రసన్న వెంకటరమణ స్వామి ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ పాలక మండలి అధ్యక్షులు నల్లపూల వెంకటేశులు, దేవాదాయ శాఖ సమూహ ఆలయాల కార్యనిర్వహణాధికారి కె.నరసింహారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏకాదశి సందర్భంగా మంగళవారం తెల్లవారుజామున 1గంటకు అభిషేకం, 4 గంటలకు ఉత్సవ మూర్తులను ప్రత్యేక వాహనంపై ఉంచి అలంకరించి మేళతాళాలతో సంతాన వేణుగోపాల స్వామి, లక్ష్మీ బజార్లోని లక్ష్మీనారాయణ స్వామి ఆలయం వరకూ ఊరేగింపు నిర్వహించనున్నట్లు తెలిపారు. అక్కడ పూజలు నిర్వహించిన అనంతరం తిరిగి ప్రసన్న వెంకటరమణ స్వామి ఆలయానికి చేరుకుంటారన్నారు. అక్కడ గర్భగుడిలో ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు చేస్తారన్నారు. ఉత్తర ద్వారానికి పూజలు నిర్వహించిన అనంతరం ఉత్సవమూర్తులను పల్లకిలో ఉంచి భక్తుల దర్శనానికి అనుమతిస్తామన్నారు. అనంతపురం నగరానికి చెందిన భార్గవ్ అను భక్తుడు బెంగళూరు నుంచి ప్రత్యేకంగా పూలను తెప్పించినట్లు తెలిపారు. కాగా రాయదుర్గానికి చెందిన నారాయణరాజు, ఆయన కుమారుడు పవన్ రాజ్ పంచలోహ వరాహ కవచాన్ని కానుకగా ఇచ్చినట్లు తెలిపారు.

స్వామివారికి వరాహ కవచాన్ని అందజేస్తున్న నారాయణరాజు, పవన్ రాజ్

నాగరాజుకు బొకే అందజేస్తున్న సంగా తేజస్విని

టిడిపి జిల్లా అధ్యక్షుడిని కలిసిన సంగా తేజస్విని

ప్రజాశక్తి-అనంతపురం

ఇటీవల నూతనంగా నియమితులైన టిడిపి జిల్లా అధ్యక్షులు పూల నాగరాజును సోమవారం అనంతపురం పార్లమెంటు కార్యాలయంలో తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని వాల్మీకి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతోపాటు టిడిపి ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరినికలిసి శుభాభినందనలు తెలిపారు.

కలెక్టర్‌ను కలిసిన ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అనంతపురంలోని కార్యాలయంలో కలెక్టర్ ఆనంద్‌ను ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ బద్దేనాయక్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్టు ద్వారా చేస్తున్న సేవలను కలెక్టర్‌కు వివరించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో బద్దేనాయక్ మిత్రుడు డేగావత్ రవీంద్రనాయక్, తదితరులు ఉన్నారు.

30, 31న జాబ్‌మేళా

ప్రజాశక్తి-రాయదుర్గం

పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈనెల 30, 31వతేదీల్లో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వి.నరసింహారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ అశోక్ లేలాండ్, జికెఎన్ ఆటోమోటివ్, రెనాల్ట్, వోల్వో సంస్థకు చెందిన వారు జాబ్‌మేళాలో పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేసుకోనున్నట్లు తెలిపారు. ఐటిఐ, డిప్లొమా, ఇంటర్, డిగ్రీ చదివిన అభ్యర్థులు తమ సర్టిఫికెట్లతో జాబ్‌మేళాలో పాల్గొని ఉద్యోగాలు సాధించుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు సెల్.. 98984 00832 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

టిడిపి సీనియర్ నాయకురాలు లీలావతికి సన్మానం

ప్రజాశక్తి-శింగనమల

టిడిపి సీనియర్ నాయకురాలు బండారు లీలావతిని మండల టిడిపి నాయకులు సోమవారం అనంతపురంలోని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కార్యాలయంలో ఘనంగ ఆసత్కరించారు. ఇందులో భాగంగా శింగనమల మార్కెట్ యార్డు ఛైర్మన్ దండు శ్రీనివాసులు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కాయల అనిల్‌కుమార్‌యాదవ్, చెరువు ఆయకట్టు ఛైర్మన్ బోయ సత్యనారాయణ, తదితరులు లీలావతికి బొకే అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. లీలావతిని కలిసిన వారిలో మాజీ జడ్పిటిసి తరిమెల రామకృష్ణ, టిడిపి నాయకులు దాసరి గంగాధర్, బెస్త నారాయణస్వామి, బోయ సుధాకర్, తదితరులు ఉన్నారు.

లీలావతికి బొకే అందజేస్తున్న టిడిపి నాయకులు

యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-శెట్టూరు

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని సోమవారం శెట్టూరు మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జిలాన్ బాషా, తహశీల్దార్ ఈశ్వరమ్మ, ఎంపిపి లక్ష్మీదేవి, వైస్ ఎంపిపి క్రిష్టప్ప, సర్పంచు కుమార్, ఎంఇఒలు శ్రీధర్, వాణీదేవి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫిరోజ్, అధ్యక్షులు రాజన్న, ప్రధాన కార్యదర్శి అజయ్, జిల్లా కార్యదర్శి ఓబులేష్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు అబ్దుల్ వహబ్, తిప్పేస్వామి, చిరంజీవి, మంజునాథ్, మహేష్, వెంకటేష్, శంకర్, రమేష్‌నాయక్, ఈరన్న, రఘునందన్, చంద్రబాబు, మారెప్ప, విశ్వనాథ్, శివరాజు రూప, ఖలీల్ పాల్గొన్నారు.

యాడికి : మండల కేంద్రంలోని ఎంఆర్‌సి కార్యాలయంలో ఎపిటిఎఫ్ (ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్)-2026 సంవత్సర నూతన క్యాలెండర్, డైరీలను మండల విద్యాధికారులు కాసెప్ప, సీతారామాంజనేయులు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ ఎపిటిఎఫ్ ఆవిర్భావం నుంచి ఉపాధ్యాయ సమస్యలపై రాజీలేని పోరాటాలు కొనసాగిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు నూర్ మహమ్మద్, రామాంజి, జిల్లా కౌన్సిలర్ నబిరసూల్, సంఘ సభ్యులు రవికుమార్ కృష్ణమూర్తి, చంద్రశేఖర్, రామాంజనేయులు, జయరామిరెడ్డి, తదితరుల పాల్గొన్నారు.

రీసర్వేకు రైతులు సహకరించాలి

ప్రజాశక్తి-కూడేరు

వచ్చేనెల 2వతేదీ నుంచి మండల పరిధిలోని గొట్కూరు, కమ్మూరు గ్రామ రెవెన్యూ పంచాయతీల్లో చేపట్టనున్న రీ సర్వేకు రైతులు సహకరించాలని రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్ కోరారు. ఈమేరకు సోమవారం ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన గ్రామసభల్లో ఆయన మాట్లాడుతూ మీకు కేటాయించిన తేదీల్లో రైతుల అందరూ తమ పత్రాలను అధికారులకు చూపి రీసర్వేకు సహకరించాలన్నారు. అనంతరం ర్యాలీలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ అయేషా సిద్ధిక, వీఆర్వోలు కుళ్లాయిస్వామి, రామకృష్ణ, గ్రామ పంచాయతీ సెక్రటరీ హరినాథ్, కమ్మూరు సర్పంచు చిన్న రంగారెడ్డి, మాజీ జడ్పిటిసి రామచంద్ర, కమ్మూరు బాషా, ఎర్రిస్వామి, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

2 నుంచి గ్రామసభలు

ప్రజాశక్తి-యల్లనూరు

ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి 2 నుంచి 9వతేదీ వరకూ రెవెన్యూ గ్రామసభలు నిర్వహించనున్నట్లు తహశీల్దార్ రాము సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రీసర్వే జరిగిన ప్రాంతాల్లో భూ యజమానులకు పట్టాదారు పాసు పుస్తకాలు అందించాలనే ఉద్దేశంతో గ్రామసభలు నిర్వహించేందుకు ఉన్నతాధికారులు నిర్ణయించినట్లు తెలిపారు. 2న కచర్లకుంట, 3న నిట్టూరు, 6న ఆరవేడు, 7న మల్లగుండ్ల, 8న కోడుమూర్తి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి రైతులకు పాసు పుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

సర్టిఫికెట్లు పంపిణీ

ప్రజాశక్తి-అనంతపురం

జిల్లాలో నిర్వహించిన 'డ్రగ్స్ వద్దు బ్రో-సైకిల్ తొక్కు బ్రో' అవగాహన ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, యువకులు, సామాజిక కార్యకర్తలకు సోమవారం స్థానిక కార్యాలయంలో ఎస్పీ పి.జగదీష్ సర్టిఫికెట్లను అందజేశారు. జిల్లా పోలీస్ శాఖ, ప్రత్యేకంగా ఈగల్ టీమ్ కలిసి సమన్వయంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇందులో ప్రధానంగా యువతలో డ్రగ్స్ వినియోగంపై అవగాహన పెంచడం, ఆరోగ్యకరమైన జీవనశైలి, సైక్లింగ్ వంటి సృజనాత్మక, శారీరక కార్యకలాపాల ద్వారా జీవితాన్ని సానుకూలంగా మార్చుకోవచ్చని బోధించడమే లక్ష్యంగా ర్యాలీ నిర్వహించారు. ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం స్ఫూర్తిదాయకంగా సర్టిఫికెట్లను అందజేశారు.

గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి చర్యలు

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

టిడిపిని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేస్తామని ఆపార్టీ జిల్లా నూతన అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం పుట్టపర్తికి వచ్చారు.ఈ సందర్భంగా ఆయనకు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అనుమప్ప, తెలుగుదేశం నాయకులు సామకోటి ఆదినారాయణ, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి అంబులెన్స్ రమేష్, ఘన స్వాగతం పలికారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జిల్లాలో నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యులందరూ పార్టీ అభివృద్ధికి, కార్యకర్తల సంక్షేమానికి పనిచేయాలని సూచించారు. అనంతరం పలువురు ఎమ్మెస్ రాజును సన్మానించారు. అనంతరం పుట్టపర్తి తెలుగుదేశం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పల్లె సింధూర రెడ్డి ని పల్లె రఘునాథ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి పార్టీ బలోపేతానికి చేయాల్సిన కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పుట్టపర్తి మండల కన్వీనర్ రామాంజనేయులు, శ్రీరామ్ రెడ్డి, బేకరీ నాయుడు, ఒడిసి కన్వీనర్ జయచంద్ర, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు

కుళ్లాయిస్వామికి ఆర్థికసాయం

ప్రజాశక్తి-నార్పల

కొద్ది రోజుల క్రితం రైలు కింద పడి రెండు కాళ్లు పోగొట్టుకున్న నార్పలకు చెందిన పెరవలి కుళ్లాయిస్వామికి నార్పల టీం వర్క్ వాట్సాప్ సభ్యులు సోమవారం రాత్రి ఆర్థికసాయం అందించారు. పెరవలి కుళ్లాయిస్వామికి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. ఈనేపథ్యంలో రైలు ప్రమాదంలో కాళ్లు కోల్పోవడంతో పూట గడవడానికి కూడా చాలా ఇబ్బంది పడుతున్నారు. విషయం తెలుసుకున్న నార్పల టీం వర్క్ వాట్సాప్ సభ్యులు బాధితుడి ఇంటికి చేరుకుని రూ.24,000 ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థుల వినతి

ప్రజాశక్తి-బొమ్మనహాల్

కళాశాలకు అనుగుణంగా ఆర్టీసీ బస్సు నడపాలని మండల పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు కోరారు. ఈమేరకు సోమవారం మండల కేంద్రంలోని కార్యాలయంలో తహశీల్దార్ మునివేలుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ మండల కేంద్రంలోని కళాశాలకు రోజూ పలు గ్రామాల నుంచి విద్యార్థులు వస్తున్నారన్నారు. ఈనేపథ్యంలో సమయానికి బస్సులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. కావున కళాశాల సమయానికి అనుగుణంగా ఆర్టీసీ బస్సు నడపాలని కోరారు. ఇందుకు తహశీల్దార్ స్పందిస్తూ విషయాన్ని ఆర్టీసీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా జిసి.నరేష్

ప్రజాశక్తి - రొద్దం

యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా జిసి. నరేష్ కుమార్‌ను ఎంపిక చేసినట్లు ఆ యూనియన్ నాయకులు తెలిపారు. ఆదివారం మడకశిరలో జరిగిన 4వ జిల్లా మహాసభలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నామన్నారు. యుటిఎఫ్ కార్యదర్శిగా రొద్దంమండలం లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న జిసి నరేష్ కుమార్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఆదిజినేష్ జైన్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు గాను, జిల్లా సాంస్కృతిక కమిటీ కన్వీనర్‌గా సానిపల్లి గంగాధర్ ఎన్నుకునక్నట్లు చెప్పారు. ఈసందర్భంగా నరేష్‌కుమార్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు.

జిల్లా స్థాయి పోటీల్లో గుడిబండ విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - గుడిబండ

హిందూపురంలోని ఏ ఎం లింగన్న మెమోరియల్ హై స్కూల్ సేవా మందిరంలో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి అబాకస్, మరియు వేదిక్ మ్యాథ్స్ పోటీల్లో గుడిబండ విద్యార్థి ప్రతిభ కనపర్చారు. గుడిబండలోని సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 6 వ తరగతి చదువుతున్న వివేకానంద ప్రతిభ కనపర్చి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించాడని ఆ పాఠశాల హెచ్‌ఎం తెలిపారు. ప్రతిభా విద్యార్థిని ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

ప్రజాశక్తి-పెనుకొండ

2011కు ముందు నియామకం పొందిన ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీసు నిబంధనలు అమలు చేయాలని స్కూల్ టీచర్స్ అసోసియేషన్ (ఏపీఎస్టీఎ)రాష్ట్ర అధ్యక్షులు కాడిశెట్టి శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా అధ్యక్షుడు డి.మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో ఎపియస్టీఎ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్ సర్వీసు ఉపాధ్యాయులు టెట్ విషయంలో ఆందోళన చెందుతున్నారని టెట్ మినహాయింపు ఇచ్చి వారికి ఉపశమనం కలిగించాలని అన్నారు. ప్రతిరోజూ అత్యవసరం అంటూ ఏదో ఒక బోధనేతర పని చేయిస్తూ విద్యాశాఖను అత్యవసర శాఖగా మార్చారని ఇది విద్యా వ్యవస్థ పురోగతికి ఎంత మాత్రం తోడ్పడదని అన్నారు. పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టాలని సొసైటీ, గురుకుల రెసిడెన్షియల్ ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ వయస్సును 62 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కోశాధికారి పుల్లయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంవి. కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జయకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ సి.నరేష్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ మక్కిశెట్టి కుమార్, కోశాధికారి ప్రదీప్ కుమార్, జిల్లా, డివిజన్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, కె.కిష్టప్ప, కె.మారుతి, జి.శ్రీనివాసులు, దారా కిష్టప్ప, గాజుల సౌజన్య, కరిబసప్ప, పెనుకొండ డివిజన్ నాయకులు ఎన్.శ్రీనివాసులు విజయకుమార్, బాబు, మహేష్, లక్ష్మేనాయక్, నాగేంద్ర, డి.శ్రీనివాసులు, గోవిందనాయక్, తదితరులు పాల్గొన్నారు.

జోనల్ లెవెల్ పోటీల్లో ముదిగుబ్బ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ముదిగుబ్బ

ఈనెల 27, 28 తేదీలలో హిందూపురం ఎం.జీ.ఎం. పాఠశాలలో నిర్వహించిన జోనల్ లెవెల్ జూడో పోటీలలో ముదిగుబ్బ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనపర్చి పతకాలు సాధించినట్లు పీడీ చామంతి తెలిపారు. హారిక, శృతి బంగారు, షర్మిల, వనజ, చాందిని వెండి, మహేశ్వరి, పూజిత, అలేఖ్య, సబిహాఖానం కాంస్య పతకాలు సాధించి ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకున్నారని పీడీ చెప్పారు. అలాగే ఆర్డీటీ ధ్వర్యంలో పెనుకొండ లో నిర్వహించిన ఓవరాల్ జూడో లీగ్ చాంపియన్ షిప్ లో ద్వితీయ స్థానంలో నిలిచారని తెలిపారు. ప్రతిభా విద్యార్థులను హెచ్‌ఎం రమాదేవి, ఎంఇఒలు వెంకటాచలపతి, రమణప్ప , పీడీలు రేఖ, చామంతి, ఉపాధ్యాయులు అభినందించారు.

కిసాన్ డ్రోన్ ద్వారా నానో యూరియా పిచికారీ

ప్రజాశక్తి - గాండ్లపెంట

మండల కేంద్ర సమీపంలో ఉన్న వెలుగుట్టువారిపల్లి రైతు బి లక్ష్మీ నర్సారెడ్డి పొలంలో సోమవారం కిసాన్ డ్రోన్ ద్వారా నానో యూరియా పిచికారీ ప్రదర్శన నిర్వహించినట్లు వ్యవసాయ అధికారి సయ్యద్ షాదాబ్ తెలిపారు ఈ కార్యక్రమానికి ఎడిఎ సనావుల్లా హాజరై పలు సూచనలు చేశారన్నారు. ఇది రైతులకు ఉపయోగం ఎంతో ఉపయోగమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి, టిడిపి మండలకన్వీనర్ వెంకటప్రసాద్, సింగల్ విండో అధ్యక్షుడు పి రామానుజుల రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు వెంకటరమణ రెడ్డి, మాజీ సర్పంచి కె రవీందర్ రెడ్డి, రైతులు రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైద్య ,ఆరోగ్యశాఖ అసోసియేషన్ అధ్యక్షునిగా బాబాఫక్రుద్దీన్

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

ఆంధ్రప్రదేశ్ వైద్య ,ఆరోగ్యశాఖ మినిస్టీరియల్ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా బాబా ఫక్రుద్దీన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర నాయకుల నుండి ఉత్తర్వులు అందాయి. రాష్ట్ర అధ్యక్షులు రమేష్ ఆదేశాల మేరకు ప్రసాద్ అధ్యక్షతన సోమవారం శ్రీ సత్యసాయి జిల్లా నూతన కార్యవర్గం ఎన్నుకున్నట్లు తెలిపారు.వైద్య ఆరోగ్య శాఖలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న కే బాబా ఫక్రుద్దీన్ జిల్లా అధ్యక్షునిగా, సెక్రటరీగా జయచంద్ర, ట్రెజరర్ గా బిఎస్ జావిద్ ,అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వి లక్ష్మీనారాయణను ఎన్నుకున్నారు. వీరితోపాటు ఐదుగురు వైస్ ప్రెసిడెంట్లను , ఐదుగురు సెక్రటరీలను ,ఆరుగురు ఈసీ మెంబర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో మినిస్టర్ సర్వీసుకు సంబంధించి నెలకొన్న సమస్యలను, ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులతో చర్చించి పరిష్కార మార్గాలు చూపుతామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఎదుర్కొంటున్న సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి యూనియన్ కృషి చేస్తుందని చెప్పారు.

సిఐటియు ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ

ప్రజాశక్తి - నల్లమాడ

సిఐటియు జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ నల్లమాడ మండలంలో సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం బైక్‌ర్యాలీ నిర్వహించారు. బీసీ హాస్టల్ నుంచి వైయస్సార్ సర్కిల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకుడు గోవిందు, రైతు సంఘం నాయకుడు మాధవరెడ్డి, సిఐటియు నాయకులు వెంకటరమణ, వినోద్, రమణ తదితరులు పాల్గొన్నారు

కరాటే బెల్ట్ పరీక్ష

ప్రజాశక్తి - కదిరిటౌన్

మాస్టర్ షాకీర్ ఆధ్వర్యంలో కరాటే బెల్ట్ పరీక్ష కదిరి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల ఆవరణంలో విద్యార్థులకు సోమవారం నిర్వహించారు. కలర్ బెల్ట్స్, సీనియర్ బ్రౌన్ బెల్ట్స్ పరీక్షలో మొత్తం 25 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని నిర్వాహకులు తెలిపారు.